## విభ్రమము

౧

ఆమనోహరమాఘసాయంతనమున
ఇష్టసఖుతోడ సరణి నే నేగుచుండ
అక్కజము గొల్పి తోచె నీయాననంబు
సరసిపై దేలియాడెడి జలజమట్లు!

మధుపమై పోయె నపుడె నామానసంబు
నీముఖాబ్జమ్ముపై వ్రాలునిరతితోడ.
పాదయుగళంబు తోడనె పార్శ్వమునకు
దిరిగి కదలజొచ్చె విధేయ మగుచు!

సుందరద్వారదేశమునందు నపుడు
స్థిరముగా నిల్చియున్న నీదేహయష్టి
పటముపై వ్రాసి యావృతిబద్ధమైన
ప్రతిమపోలిక నాకు విభ్రమము గొలిపె!

నీవు కరుణాతరంగితనేత్రయుగళి
వేడ్క సారించు వేళల వృక్షరాజ
సమ్మదోదితసంచలనమ్ము గ్రమ్ము
కంపమానపత్రావళీకైతవమున!

కుసుమములు సంగ్రహించెదు కోర్కె నీదు
మృదులహస్తసంస్పర్శచే నుదితమైన
వేపథువు మాటుకొనుచుండు వృక్షరాజు
భూరిసంభ్రమపతయాళుపుష్పమిషను!

౮౩

అస్మదీయప్రియామృదుహస్తలిఖిత
దివ్యనాగరవర్ణమాత్రికములార?
అవగతం బయ్యె నేత్రజాడ్యంబు మిమ్ము
గాంచ గల్గుటచే జిరకాలమునకు!

# సుఖస్వప్నము

భార్య

కౌగిలింతలోన గ్రైవేయకంబును
భూరికరిన హేమభూషణములు
గ్రుచ్చుకొన్న వేమొ కోమలమైనమీ
గాత్రమునకు ప్రాణకాంత, యిపుడు!

భర్త

నీవు మామకీననిబిడసంశ్లేషము
నందు నిమిషీయుండునపుడు లక్ష్మి!
కేవలముగ సౌఖ్యదేవతయే విగ్ర
హమ్ము దాల్చి యొప్పునట్టు లుండు!

నీలమణుల బోలు నీనయనంబు లీ
క్షింపనిమ్ము లక్ష్మి, చిరము నన్ను,
విస్మరించి లోకవృత్తంబు కేవల
స్వర్గసుఖము గాంచగలి యుందు!

మధురగళముతోడ మన్మనోరంజనం
బొనరుపంగ పాడుచుండ నీవు
విహరణంబుసేయు వివశమౌ గంధర్వ
భూమి మామకీనబుద్ధి లక్ష్మి!

